***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office

Yamalavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# - వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,

తేదీ : **26** అగష్టు, **2018.**

ఈ రోజు కాట్రగడ్డ శ్రీనివాసరావు భవన్ (సిపియం రాష్ట్ర కార్యాలయం)లో వామపక్ష పార్టీల సమావేశం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు డి.హరినాథ్, సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పోలారి, ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.సుందరరామరాజు, యంసిపిఐ(యు) రాష్ట్ర నాయకులు శివయ్య, సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాసరావు, సిహెచ్. బాబూరావు, మంతెన సీతారాం లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం ఈ క్రింది ప్రకటనను విడుదల చేసింది. ప్రచురణార్థం పంపుతున్నాం.

-జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి

## మన్నవరం ప్రాజెక్టును నిలబెట్టండి

చిత్తూరు జిల్లా తిరుపతికి సమీపంలోని మన్నవరంలో నిర్మించతలపెట్టిన యన్.బి.పి.పి.యల్ (యన్.టి.పి.సి - బి.ఇ.ఎల్.ఎల్. పవర్ ప్రాజెక్టు లిమిటెడ్) ప్రాజెక్టు గుజరాత్‌కు తరలిపోనున్నదని వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గత దశాబ్ద కాలంగా ఆ జిల్లా ప్రజలు దీనికోసం ఎంతో ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు. యుపిఏ-1 హయాంలో ప్రభుత్వ రంగంలో ఎన్‌టిపిసి - బిహెచ్ఇఎల్ కంపెనీలు సంయుక్తంగా దీన్ని ప్రారంభించాయి. ఎలక్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లు, టర్బైన్ ప్లాంట్లు, బొగ్గు, యాష్‌ను నిర్వహించే యంత్రాలు ఉత్పత్తి చేస్తుంది. అనుకున్న ప్రకారం పూర్తయితే 2009 నాటికి ఉత్పత్తి ప్రారంభించాలి. కానీ కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరితో మందగించింది. ఒకవైపు విద్యుత్ పరికరాలు దిగుమతి చేసుకుంటూ మరోవైపు ఈ ఉత్పత్తులకు గిరాకీ లేదనే పేరుతో ఉత్పత్తి లక్ష్యాన్ని కుదించడమే కాకుండా ఆఖరికి మూత వేసే పరిస్థితి తీసుకొచ్చారు. సెప్టెంబర్ 30కి ఇది మూత పడుతుందని వార్తలు వస్తున్నాయి. 6 వేల కోట్ల పెట్టుబడితో నడిచే ఈ ప్రాజెక్టు వలన 6 వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 25 వేల మందికి పరోక్షంగానూ ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ పరిశ్రమ వస్తే వైజాగ్ స్టీల్‌ప్లాంట్ తరువాత అతి పెద్ద విద్యుత్ పరికరాలు తయారు చేసే పరిశ్రమ అవుతుంది. ఇది రాయలసీమకు వరప్రసాదిని. రాష్ట్రం పట్ల కేంద్రం తీవ్ర వివక్షతను చూపుతుంది. హోదా ఇవ్వలేదు. ప్రత్యేక ప్యాకేజీలు లేవు. ఇప్పుడు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టును గుజరాత్‌కు తరలించాలని చూస్తున్నారు. ఇప్పటికే ప్రాజెక్టు నిర్మాణానికి వందకోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇప్పుడు ప్రాజెక్టు తరలిస్తామనడం రాష్ట్రానికి అన్యాయం చేయడమే.

కేంద్రం యొక్క ఈ దుశ్చర్యను తక్షణం నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. మన్నవరంలో పరిశ్రమ కొనసాగేలా చూడాలి. దీనికోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతున్నాము.

= = = =